RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 286 | శనివారం 23 నవంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 286 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 23 SATURDAY NOVEMBER 2024 PAGES : 8 Rs :2-00




## ఎగ్జిట్ పోల్స్ తారుమారవుతాయి: డీకే శివకుమార్




న్యూఢిల్లీ : మహారాష్ట్ర, ఝూరండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా ఈ రెండు రాష్ట్రాల్లో తమదే గెలుపని ధీమా వ్యక్తం చేస్తోంది. తాజాగా కర్ణాటక డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ డీకే శివకుమార్ మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ తారుమారవు తాయని అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి విజయం సాధిస్తుందని చెప్పారు. మహారాష్ట్రలో తాను ప్రచారాన్ని నిర్వహించానని... తప్పకుండా గెలుస్తామనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ కు అంతా అనుకూలంగా ఉందనే విషయాన్ని తాను చూశానని చెప్పారు. ఝూర?ండ్ ఎన్నికల ఫలితాల గురించి మాత్రం తనకు తెలియదని డీకే శివకుమార్ అన్నారు. కర్ణాటకలోని చన్నపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో కూడా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని చెప్పారు.

# వెల్తీ, హెల్తీ, హ్యాపీ - 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047: చంద్రబాబు

అమరావతి : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని చెప్పారు. భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రారని అన్నారు. శాసనసభలో 'స్వర్ణాంధ్రప్రదేశ్-2047' డాక్యుమెంట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నినాదంతో దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.పేదరిక నిర్మూలనకు చర్యలు : స్వర్ణాంధ్రప్రదేశ్-2047 కోసం పది సూత్రాలతో విజన్ రూపొందించామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆయన సభలో ప్రవేశపెట్టారు. పది సూత్రాలపైనే ఎకానమీ, సర్వీసెస్, భవిష్యత్తు ఆధారపడుతుందన్న సీఎం పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వృద్ధి, నీటి వనరుల వృద్ధితో పాటు అగ్రి టెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. డీప్ టెక్, స్వచ్ఛ్ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టామన్న సీఎం నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు.

**సీఎం చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈఓ భేటీ - స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌పై చర్చ**

ఎమ్మెల్యేలకు సూచనలు : 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు అవుతుందని సీఎం




చంద్రబాబు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. మనం స్వర్ణాంధ్ర-2047 నినాదంతో ముందుకెళ్లాలని అన్నారు. ఎమ్మెల్యేలపై బాధ్యత ఉందని, నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలని సూచించారు. 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలని తెలిపారు. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారని చంద్రబాబు తెలిపారు.మాజీ సీఎం జగన్ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు చేయనన్ని తప్పులు చేసారని చంద్రబాబు మండిపడ్డారు. వ్యవస్థలన్నీ పూర్తిగా విధ్వంసం అయ్యాయన్నారు. అధికార యంత్రాంగం నిర్వీర్యం అయ్యిందని విమర్శించారు. అప్పులు పరాకాష్టకు చేరాయని, తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. తప్పులు చేసి వాటిని ఒప్పులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ ఉన్నారని దుయ్యబట్టారు. అందుకే ఎన్డీయే కూటమి ప్రజలు గెలవాలనే ఎన్నికలకు వెళ్లిందన్నారు. ఏపీ చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని తీర్పును ప్రజలు ఎన్డీయే కూటమికి ఇచ్చారని తెలిపారు. అందుకే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. గతంలోనే విజన్ 2020 అని తయారు చేసి పాలనలో అమలు చేశామని గుర్తు చేశారు.

**స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నా : చంద్రబాబు**

గడచిన ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం, అవినీతిని ఇప్పటికే చర్చించామని, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్?ను దెబ్బతీసేలా ప్రవర్తించారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పించారని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోందని, మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తామని చెప్పారు. మరొకరు ఇలాంటి తప్పులు చేయకుండా అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీటును అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

## "2027 నాటికి పోలవరం పూర్తి చేస్తాం" - 8 బిల్లులకు మండలి ఆమోదం

అమరావతి :2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయడు తెలిపారు. నిర్ణీత గడువులోనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని వివరించారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. పోలవరంలో రూ.436 కోట్లతో తాము నిర్మించిన డయాఫ్రం వాల్ వైఎస్సార్సీపీ నిర్వాకం కారణంగా ధ్వంసమైందని అన్నారు. ఏజెన్సీలను మార్చవద్దని కోరినా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఫలితంగా 2020 ఆగస్టులో వచ్చిన వరదలకు డయాఫ్రం వాల్ దెబ్బతిందని మంత్రి తెలిపారు.రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని మంత్రి అన్నారు. జనవరిలో డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభించి 2026 మార్చికల్లా పూర్తి చేస్తామని వివరించారు. టీడీపీ హయాంలో పోలవరం నిర్మాణం కోసం రూ.11,762 కోట్లు ఖర్చు పెట్టగా వైఎ స్సార్సీపీ హయాంలో కేవలం రూ.4,167 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని తెలిపారు. పోలవరం కోసం కేంద్రం ఇచ్చిన రూ.3385 కోట్ల నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించారని ఆరోపించారు.జగన్ కాపులు, బ్రహ్మణుల ద్రోహి : ఆర్థికంగా వెనుకబడిన బలహీనవర్గాల సంక్షేమంపై శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధాన మిచ్చిన మంత్రి సవిత జగన్ కాపులు, బ్రహ్మణుల ద్రోహి అని ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో మంత్రి చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ప్రతిగా టీడీపీ సభ్యులు సైతం నిరసనకు దిగారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది.8 బిల్లులకు ఆమోదముద్ర: శాసనసభలో



ఆమోదించిన 8 బిల్లులకు శాసన మండలి ఆమోదముద్ర వేసింది. చెత్తపన్ను రద్దు బిల్లు, లోకాయుక్త సవరణ బిల్లు, జీఎస్టీ సవరణ బిల్లు, సహజవాయు వినియోగంపై జీఎస్టీ తగ్గింపు బిల్లు, హిందూ ధార్మిక, మత సంస్థలు, దేవదాయ చట్టసవరణ బిల్లు, జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లు, ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ నిషేధ బిల్లు, పీడీ చట్ట సవరణ బిల్లులకు మండలి ఆమోదం తెలిపింది. అనంతరం సభను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు.

## ఎస్టీల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

రాయల్ జర్నలిజంబాపట్ల ,నవ



ంబర్ 22: ఎస్టీల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి స్పష్టం చేశారు.ఎస్టీల ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పిజిఆర్ఎస్ కు విశేష స్పందన లభించి ంది. ఇంటి స్థలం లేని ప్రతి ఎస్టీ కుటుం బానికి నివాస భూమి కేటాయించ డానికి అధికారులు సర్వే ప్రక్రియ ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశిం చారు. తొలుత ఆ ధార్ కార్డుల సర్వే పూర్తి చే యాలని, ఇల్లు లేని వారం దరికీ ఇంటి పట్టా లు ఇచ్చేలా భూమి గుర్తించాలన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం, జన జాతీయ గౌరవ దివస్ కా ర్యక్రమాలలో చర్చి ంచిన అంశాలన్నిటిని పరిష్కరిం చాలని అధికారులను ఆదేశిం చారు. చీరాలలో ఎస్టీల స్మశాన భూమి ఆక్రమ ణలపై విచారించాలని ఆర్డీవోను ఆదేశించారు. స్టువర్టుపురంలో ఎస్టీలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆయన ఆదేశించారు. వెదుళ్ళపల్లిలోని ఎస్టీ హాస్టల్ భవనంలో మార్కెట్ కొనసాగుతున్నందున అద్దె సొమ్ము గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయానికి చెల్లించాలన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ బాపట్ల జిల్లాలో సమర్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశాలు నిర్వహణకు ప్రతి పాఠశాల లలో 12 కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులతోనే ఆహ్వాన పత్రికలను సిద్ధం చేయాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించే అంశానికే అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. మండల స్థాయిలో అధికారులంతా సమన్వయంతో పనిచేస్తేనే జయప్రదం అవుతాయన్నారు. ఉన్నత స్థాయిలోకి ఎదిగిన పూర్వ విద్యార్థులను, దాతలను ఆహ్వానించడంపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాస్ ఎవరో నాకు తెలియదు - నేను ఇంత వరకూ ఆయన్ను చూడలేదు : షర్మిల

అమరావతి : ప్రభాస్ ఎవరో తనకు తెలియదని, ఎటు వంటి సంబంధం లేదని వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్ జగన్? మోహన్ రెడ్డికి పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ 1,750 కోట్ల రూపాయల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో వెల్లడైన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మీడియా సమావేశంలో మాట్లాడారు. జగన్ తన స్వప్రయోజనాల కోసం చెల్లి, తల్లి పేర్లను వాడుకుంటున్నారని మండిపడ్డారు.తొలుత జగన్, అదానీ స్కామ్? గురించి షర్మి మాట్లాడారు. అనంతరం ఓ విలేకరి ఇటీవల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీడియా సమావేశం గురించి ప్రశ్న వేశారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ, ప్రభాస్ గురించి షర్మిల మాట్లాడారు. బాలకృష్ణ నివాసంలో ఉన్న ఐపీ అడ్రస్ నుంచి తనపై తప్పుడు ప్రచారం జరిగిందని, దీనిపై జగన్ కేసు పెట్టినట్లు ఇటీవల ఎంటర్‌టైనింగ్‌గా చెప్పారని షర్మిల ఎద్దేవా చేశారు. నిజంగానే చెల్లెలిపై జగన్ మోహన్ రెడ్డికి ప్రేమ ఉంటే, బాలకృష్ణ నివాసంలోని సిస్టమ్ ఐపీ అడ్రస్ నుంచి తప్పుడు ప్రచారం జరిగిందని నమ్మితే, గత ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి గాడిదలు కాశారా అని ఎద్దేవా చేశారు.బాలకృష్ణ మీద ఎందుకు విచారణ చేపట్టలేదని, మీరిప్పుడు చెల్లెలిపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ప్రభాస్‌కూ తనకూ సంబంధం ఉందని జరిగిన అసత్య ప్రచారంపై తాను కేసు పెట్టిన వెంటనే ఎందుకు స్పందించలేదని నిలదీశారు. అదే విధంగా గతంలో తన విషయంలో వైఎస్సార్సీపీ సోషల్ మీడియాలో కూడా ఈ విషయంపై తప్పుడు ప్రచారం చేశారని తెలిపారు .ప్రభాస్ అనే వ్యక్తిని ఇంత వరకూ చూడలేదు: తాను ప్రభాస్ అనే వ్యక్తిని ఇంత వరకూ చూడలేదని షర్మిల అన్నారు. ఇదే విషయంపై తన బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నానని, ప్రభాస్ ఎవరో నాకు ఇప్పటికీ తెలియదని తెలిపారు. ఆయనతో తనకు ఎలాంటి సంబంధం లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్ మోహన్ రెడ్డికి ఇవ్వన్నీ తెలిసి కూడా, తనకు వ్యక్తిత్వం లేనట్లు ప్రచారం చేయించారని మండిపడ్డారు. ప్రభాస్‌తో సంబంధం ఉన్నట్లు గత ఐదేళ్లుగా జగన్ తన సైతాన్ సైన్యంతో సోషల్‌మీడియా వేదికగా విమర్శలు చేయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. జగన్?కి చెల్లెలిపై ప్రేమ ఉందా, అసలు సిగ్గు ఉందా అంటూ మండిపడ్డారు. మళ్లీ తన వీడియోనే ప్లే చేసి, మైలేజీ వచ్చేటట్లు వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. జగన్?కి పేరు వస్తుందంటే తల్లి, చెల్లి ఎవరి పేరైనా వాడేస్తారని, తండ్రి పేరుని సీబీఐ ఛార్జ్ షీట్‌లో పెట్టిస్తారని దుయ్యబట్టారు. మీకు మీరే సాటి అంటూ జగన్ మోహన్‌రెడ్డిని ఎద్దేవా చేశారు.




## తప్పు చేసి 'సారీ' అంటే ఊరుకుంటామా? - ఏ ఒక్కరినీ వదిలేదిలేదు : లోకేశ్



అమరావతి : తెలుగుదేశం శ్రేణుల ధైర్యాన్నీ వైఎస్సార్సీపీ శ్రేణుల పిరికితనాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి నారా లోకేశ్? అన్నారు. గత ఐదేళ్లు తెలుగుదేశం శ్రేణుల్ని పోలీసులు అక్రమ కేసులతో ఎంత వేధించినా కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డారని తెలిపారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలు పెట్టిన అసభ్యకర పోస్టులపై ఇప్పుడు పోలీసులు చిన్న నోటీసు ఇస్తున్నా రాజకీయ సన్యాసం అంటూ వైఎస్సార్సీపీ నేతలు పిరికితనం చాటుతున్నారని ఎద్దేవా చేశారు.నాడు తెలుగుదేశం శ్రేణులు తప్పుచేయలేదు కాబట్టే అక్రమ కేసుల్ని ధైర్యంగా ఎదుర్కొంటూ పోరాటం చేశారని వెల్లడించారు. వైఎస్సార్సీపీ శ్రేణులు తప్పు చేసి అడ్డంగా దొరికారు కాబట్టే సారీలు, రాజకీయ సన్యాసాలు అంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదలదని లోకేశ్? స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్? చాట్? చేశారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులపై ప్రభుత్వం సీరియస్?గా ఉందని పేర్కొన్నారు.జగన్ తన అభ్యర్థులు కమిటీల ఓటింగ్?కు వస్తున్నారా అని ఎమ్మెల్యేలను ఆరా తీశారు. బలం లేనప్పుడు పోటీ ఎందుకు పెట్టాలని ప్రశ్నిం చారు. ఓటింగ్?కు రావాలా వద్దా అనే మీమాంసలో ఎందుకు పడాలన్నారు. నియోజకవర్గాల్లో వచ్చిన ఓట్లపై ఎమ్మెల్యేలతో లోకేశ్? చర్చిం చారు. ప్రజలు ఎక్కువ ఓట్లు వేసి గెలిపిం చారంటే వారి ఆశలు కూడా ఎక్కువగానే ఉన్నాయనే విషయం మర్చిపోకూడదని స్పష్టం చేశారు. జాగ్రత్తగా పని చేయమని బాధ్యతనిస్తూ ఎక్కువ ఓట్లతో మనల్ని ప్రజలు గెలిపించారన్నారు.

**ఐటీలో 5 లక్షల ఉద్యోగాలే మా టార్గెట్ : లోకేశ్**

ఎమ్మెల్యేల వినతులపై లోకేశ్? స్వయంగా స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు తనకు ఇచ్చిన ప్రతీ వినతిపత్రంలో ఎన్ని పరిష్కారమయ్యాయి, అలాగే కాని వాటికి గల కారణాలు వివరిస్తూ స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇస్తే వారు సమాధానం ఇస్తున్న విధానాన్ని ఇక్కడా అమలు చేస్తున్నామని వెల్లడించారు.రానున్న రోజుల్లో ఈ విధానాన్ని మరింత పటిష్టం చేస్తామన్నారు. స్కూళ్ల సమయం పెంపు పై భిన్నాభిప్రాయాలు వస్తున్నాయని ఎమ్మెల్యేలు లోకేశ్? దృష్టికి తెచ్చారు. తనకూ ఈ అంశంపై ఫీడ్ బ్యాక్ వచ్చిందన్న మంత్రి పైలట్ ప్రాజెక్టుగా మాత్రమే దీనిని అమలు చేస్తున్నామని, ఫీడ్ బ్యాక్ తగ్గట్లు నిర్ణయాన్ని మార్చుకుంటామని తెలిపారు. విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం పెంచేలా స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచుతామని మంత్రి లోకేశ్? స్పష్టం చేశారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# అంచనాల కమిటీ చైర్మన్‌గా వేగుళ్ల: హర్షం వ్యక్తం చేసిన కోన



మండపేటరాయల్ జర్నలిజం: జోగేశ్వరరావుకు క్యాబినెట్ హోదా నియమించిన కూటమి ప్రభుత్వం అభినం దనీయమని కోన శుభాకాంక్షలు తెలిపారు. వేగుళ్ల కష్టపడే మనసు తత్వమున్న వ్యక్తని ఏదైనా అంచనా వేయడంలో ఉద్దండులని అలాంటి పదవి చంద్రబాబు నియమించడం పదవికి వన్నె తెస్తారని అన్నారు. గత 4 పర్యాయాలు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసారని కొనియాడారు.పార్టీ ఆవిర్భావం నుండి విదేయునిగా ఉంటూ కార్యకర్తలకు అండదండలుగా ఉంటూ కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గం వేగుళ్ల హయాంలో మరింత అభివృద్ధి చెందతుందని కోన అన్నారు.

# కామన ను పరామర్శించిన చైర్ పర్సన్ రాణి



మండపేట రాయల్ జర్నలిజం ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఏఐసీసీ సభ్యులు కామన ప్రభాకరరావు ను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన స్వగ్రామం ఏడిద వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోని తిరిగి ప్రజా క్షేత్రంలో కి రావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట వైస్సార్సీపీ నాయకులు తాడి రామారావు,యరమాటి వెంకన్నబాబు, జొన్నపల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు ఓటు నమోదు చేయించుకోవాలి




సీతానగరం రాయల్ జర్నలిజం: ప్రతీ పౌరుడు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని అది ప్రతి పౌరుడు ప్రాథమిక హక్కు అని ఏటీఎం జిలానీ తెలియజేశారు.శుక్రవారం అందరికీ ఓటు యొక్క విలువను తెలియజేస్తూ ప్రజాస్వామ్యంలో నాయకులను ఎన్నుకునే విధానంలో ఓటు అనేది చాలా విలువైనది అని ర్యాలీ ద్వారా మండల ప్రధాన వీధుల్లో తిరుగుతూ అవగాహన కల్పించారు. 18 సం రాలు నిండిన ప్రతి యువతి యువకులు ఓటును నమోదు చేయించాలి.ఈ కార్యక్రమంలో ఏపీఎం జిలానీ, సమాఖ్య అధ్యక్షురాలు, వివో ఏ వారు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వైన్ షాపు కు అనుమతిస్తే ప్రాణత్యాగానికైనా సిద్ధం

## - మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా




రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం: తమ ప్రాంతంలో బ్రాందీ షాపు ఏర్పాటు కు అనుమతించవద్దంటూ ముస్లిం మసీదు కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో ఆందోళన నిర్వహించారు. శుక్రవారం దానవాయి పేట మసీదులో నమాజ్ కార్యక్రమం అనంతరం మజీద్ కమిటీ సభ్యులు రోడ్డుపై బైఠాయించి తమ ప్రాంతంలో బ్రాందీ షాపు ఏర్పాటుకు అనుమతించవద్దంటూ నినాదాలు చేశారు. అనేక కుటుంబాలు నివసించే ప్రాంతంలో బ్రాందీ షాపు వద్దని, స్కూల్ పిల్లలు బస్సులు ఎక్కే ప్రాంతం కావడంతో బ్రాందీ షాప్ ఏర్పాటు చేయవద్దని ప్రభుత్వ అధికారులు వేడుకున్నారు. ముస్లిం నాయకులు మహమ్మద్ ఆరిఫ్, కరీం ఖాన్ లు మాట్లాడుతూ రాజమండ్రి గోరక్షణ పేట, నీళ్ల ట్యాంకు లో ప్రాంతంలో బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం తగదని అన్నారు. బ్రాందీ షాప్ ఏర్పాటు చేసే ప్రాంతంలోని సిద్ధి వినాయక ఆలయం ఉందని, అలాగే మసీదు, క్రైస్తవ సోదరులు ప్రార్థన చేసుకునే చర్చ్ స్థలం ఉందని వివరించారు. ఇలాంటి అతి పవిత్రమైన ప్రాంతంలో బ్రాందీ షాప్ పెట్టడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో బ్రాందీ షాపు పెట్టవద్దని కోరుతూ జిల్లా కలెక్టర్ కు , జిల్లా ఎస్పీ తో పాటు, ఎక్సైజ్ సూపర్డెంట్ కూడా వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలో బ్రాందీ షాపుకు అనుమతిస్తే నిరాహార దీక్ష చేశామని వివరించారు. ఈ ప్రాంతంలో బ్రాందీ షాప్ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు ఎదురవుతాయని ఈ చర్యను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా బ్రాందీ షాప్ ఏర్పాటు చేస్తే ఆమరణ నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మసీదు కమిటీ నాయకులు మహమ్మద్ షబ్బీర్, సయ్యద్ గౌస్, ఎండి ఆరిఫ్, సయ్యద్ అబ్దుల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అంచనాల కమిటీ చైర్మన్‌గా వేగుళ్ళ



మండపేటరాయల్ జర్నలిజం) రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ గా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఎన్నికయ్యారు. శుక్రవారం శాసన సభలో అంచనాలు కమిటీ సభ్యులను ఎమ్మెల్యే లు ఎన్నుకున్నారు. వీరి నుండి చైర్మెన్ గా వేగుళ్ల ఎన్నికయ్యారు. తనను ఎంపిక చేయడం పట్ల వేగుళ్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఆయనను అసెంబ్లీ లో శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు , ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎమ్మెల్యేలు పలువురు మంత్రులు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతని శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానని పేర్కొ న్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలు ముగియడం తో ఆయన మండపేట విచ్చేస్తున్నారు.శనివారం మండపేట టిడిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తలకు అభిమానులకు అందుబాటు లో వుంటారు.

# నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వేగుళ్ల



మండపేటరాయల్ జర్నలిజం ఎస్టిమేట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన అనంతరం శాసన సభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు ఐటి శాఖా మాత్యులు నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా లోకేష్ కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు, ముమ్మిడి వరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుపాల్గొన్నారు.

# లోకేష్ తో ఎమ్మెల్యే బలరామకృష్ణ భేటీ

సీతానగరంరాయల్ జర్నలిజంరాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ . శుక్రవారం అసెంబ్లీ లాబీల్లో హెచ్ఆర్డి అండ్ ఐటీ మంత్రివర్యులు లోకేష్ ను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు ,రాజనగరం నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన వినతుల గురించి లోకేష్ తో భేటీ అయిన బలరామకృష్ణ వాటన్నింటిపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో విద్యార్థులు డిగ్రీ వంటి ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా రాజానగరంలో ఒక డిగ్రీ కళాశాల, కోరుకొండలో మరో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విన్నవించారు. గాడాల, పుణ్యక్షేత్రం, తుంగపాడు ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న ప్లస్ టు పాఠశాలలను ఇంటర్మీడియట్ కాలేజీలుగా మార్చాలని కోరారు. బాల బాలికలకు ఇద్దరికీ చదువుకునే అవకాశం కల్పించాలని, అన్ని సబ్జెక్టులు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ అన్నారు. శ్రీకృష్ణపట్నం, గాదరాడ గ్రామాల్లో ఇంటర్మీడియట్ కాలేజీలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాజానగరం నియోజకవర్గంలో ఒక ఐటిఐ కళాశాల, మరో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్న నన్నయ యూనివర్సిటీకి తగిన నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ కోరారు. పెండింగ్ లో ఉన్న నాడు నేడు పాఠశాలకు సంబంధించిన పనులను పూర్తిచేసేందుకు ప్రభుత్వపరంగా తగిన సహకారం అందించాలన్నారు. పాఠశాలల్లో వంటశాలలు, ప్రహరీ గోడలు, బాత్రూములు త్వరితగతిన పూర్తి చేయాలని విన్నవించారు. రాజనగరం నియోజకవర్గంలోని మధురపూడి ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాల్లో సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా (ఎస్ టి పి ఎల్ )అలాగే సాఫ్ట్వేర్ కంపెనీలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మంత్రివర్యులు నారా లోకేష్ ని కోరారు. వీటికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని విన్నవించారు. రాజానగరం నియోజకవర్గంలో ఉన్నత విద్యను అభ్యసించిన యువకులు హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లి సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తున్నారని.వారికి గోదావరి జిల్లాలోనే ఉపాధి



అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ పేర్కొన్నారు.రాజానగరం నియోజకవర్గానికి సంబంధించి గతంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమర్పించిన 16 అర్జీల గురించి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి 16 అర్జీలకు సంబంధించి పనులు ఏ స్థితిలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా అర్జీలను పరిష్కరించి.రాజనగరం అభివృద్ధికి తగిన తోడ్పాటునందిస్తామని హెచ్ఆర్డి అండ్ ఐటీ మంత్రివర్యులు నారా లోకేష్ హామీ ఇచ్చారు.

# పుష్కరాల నిర్వహణకు స్థానిక ప్రజాప్రతినిధులకు కీలక బాధ్యతలు అప్పగించాలి



రాజమహేంద్రవరంరాయల్ జర్నలిజం: రానున్న పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు మంత్రి కందుల దుర్గేష్ తో పాటు రాజమండ్రి సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి,ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరికి కేబినెట్ హోదా కల్పించి కీలక బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సానబోయిన రామారావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశం గోదావరి పుష్కరాలు సజావుగా, సక్రమంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేసింది.సానబోయిన రామారావు మాట్లాడుతూ 2027 లో జరిగే పుష్కరాలకు ఇప్పటినుంచే ఏర్పాట్లు చేయాలన్నారు.గత ప్రభుత్వం గ్రామ సచివాలయాలుగా మార్చిన పేటల్లోని కమ్యూనిటీ భవనాలను తిరిగి స్థానికులకు అప్పగించాలని కోరారు.అవసరమైన చోట్ల మరికొన్ని కమ్యూనిటీ హాళ్ళు,కల్యాణ మండపాలు నిర్మిస్తే పుష్కర యాత్రికులకు వసతి సదుపాయం కలుగుతుందన్నారు.గోదావరి పుష్కరాలకు రాజమండ్రికి 10 కోట్లమంది యాత్రికులు వచ్చే అవకాశం ఉందని,వారికి అవసరమైన భోజన,వసతి సదుపాయాలు కల్పించాలని సానబోయిన రామారావు కోరారు.సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్ ఎల్.వి.ప్రసాద్ మాట్లాడుతూ పుష్కరాల సమయంలో రాజమండ్రి సిటీ,రూరల్,కొవ్వూరు, రాజానగరంవంటి ప్రాంతాలకు బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుందని,పేద బీసీ,ఎస్సీ కుటుంబాలకు ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం లేదా నిత్యావసరాలు అందచేయాలని కోరారు.గత పుష్కరాల అనుభవం దృష్ట్యా ఈసారి.పుష్కరాల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. గోదావరి పరిశుభ్రతకు ఓఎన్జీసీ, పేపరు మిల్లు వంటి సంస్థల సహకారంతో చర్యలు చేపట్టాలని కోరారు.జిల్లా అధ్యక్షుడు డి.జార్జి ఆంటోనీ మాట్లాడుతూ పుష్కరాలకు వచ్చే యాత్రికులకు సరైన రహదారులు,హెల్త్ సెంటర్లు, దొంగల బెడద లేకుండా పోలీసు సహాయ కేంద్రాలు, ఉచిత భోజన సదుపాయాలు కల్పించాలని కోరారు.స్థానికులతో అధికారిక కమిటీలు నియమించాలని, నిధులు పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.స్థానిక ప్రజా సంఘాల నాయకులు,అన్ని పార్టీల నాయకులతో కమిటీలు వేయాలని సూచించారు.జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన ప్రసాద్,ఉప్పిడి గంగాధర్, కోశాధికారి గుత్తుల సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి గొర్సా తాతబ్బాయి యాదవ్, సభ్యులు మట్టపర్తి సత్యనారాయణ,బొక్కా సత్య వెంకట ప్రతాప్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని కోరారు.సమావేశంలో పలివెల సత్యనారాయణ,బత్తిన ఏడుకొండలు,బోరా సుబ్బారావు,కోనాల లాజర్,జె.సురేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యుత్ రంగానికి మహర్దశ

- ఏపీలో ఎన్టీపీసీ భారీ పెట్టుబడులు
- లక్షా 6 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం: రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగానికి మహర్దశ ప్రారంభమైందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. మహారత్నలో ఒక్కట్కైన ఎన్టీపీసీ సంస్థ తన 'ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్' ఆధ్వర్యాన ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిందని, ఈ మేరకు ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఈడీసీఏపీ) - ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్జీఈఎల్) మధ్య ఒప్పందం జరిగిందని తెలిపారు. ఈ ఒప్పందం అమలులోకి రావడం ద్వారా రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు నెలకొల్పేందుకు రూ. 1,87,000 కోట్ల పెట్టుబడి ఎన్జీఈఎల్ పెట్టనుందని, దీని ద్వారా దాదాపు రాష్ట్రంలో



1,06,250 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామి చేసే విధంగా చంద్రబాబు నాయనడు అడుగులు వేస్తున్నారన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక విద్యుత్ రంగ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ జాయింట్ వెంచర్‌తో పెద్దఎత్తున నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు రావడమే కాకుండా, ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాల రూపురేఖలు మారతాయని పేర్కొన్నారు. గత వైకాపా పాలనలో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోవడం చూశామని, కూటమి ప్రభుత్వం వచ్చిన 5 నెలల్లోనే లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు కార్పొరేట్ సంస్థలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. గత జగన్ ప్రభుత్వం ఎప్పుడూ విద్యుత్ ఛార్జీలను పెంచడంపైనే దృష్టి సారించింది తప్పితే రాష్ట్రానికి, ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు ఏనాడు చేయలేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలన్నీ రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమేనని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# పోసాని కృష్ణమురళి సంచలన నిర్ణయం-ఇకపై నా దారి ఇదే..!



అమరావతి : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఆకాశమే హద్దుగా విపక్ష కూటమి నేతలపై రెచ్చిపోయిన వారందరికీ చుక్కలు కనిపిస్తున్నాయి. ఇదే క్రమంలో వందల కొద్దీ సోషల్ మీడియా కార్యకర్తలు, పార్టీల నేతలపై కూటమి ప్రభుత్వం కేసులు పెడుతోంది. వీరిలో పలువురిని ఇప్పటికే అరెస్టులు కూడా చేసింది. ఈ క్రమంలోనే గత ప్రభుత్వంలో కూటమి పార్టీల నేతలపై రెచ్చిపోయిన మాజీ ఫిలిం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్, నటుడు పోసాని కృష్ణమురళి కీలక నిర్ణయం తీసుకున్నారు.రాజకీయాలకు గుడ్ బై చెబుతున్నట్లు వైసీపీ నేత పోసాని కృష్ణమురళి ఇవాళ హైదరాబాద్ లో ప్రకటించారు. ఇక నుంచి తాను రాజకీయాలు మాట్లాడనన్నారు. అలాగే ఇక నుంచి ఏ రాజకీయ పార్టీతో తనకు సంబంధం లేదని పోసాని ప్రకటించారు. వైసీపీనే కాదు ఇప్పటి వరకు ఏ పార్టీలో తనకు సభ్యత్వం లేదని కూడా ఆయన చెప్పేశారు. ఇక ఏ పార్టీని పొగడను, మాట్లాడను, విమర్శించనని తేల్చిచెప్పేశారు.రాజకీయాలకు దూరంగా ఉండాలన్న నిర్ణయంపై స్పందిస్తూ.. తనను ఎవరూ ఏమనలేదని, ఎవరి గురించి ఇక మాట్లాడనని పోసాని కృష్ణమురళి వెల్లడించారు. గతంలో తాను ఓటర్ లాగే ప్రశ్నించానని, మంచి చేస్తే వాళ్లకి సపోర్ట్ చేశానని తెలిపారు. తన కుటుంబం, పిల్లల కోసం ప్రస్తుతం రాజకీయాలు వదిలేస్తున్నానని పోసాని కృష్ణమురళి చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఏపీలో పోసానిపై పదుల సంఖ్యలో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఆయన నిర్ణయం సంచలనంగా మారింది.

# రాహుల్ గాంధీ మాట్లాడుతుండగా నిలిచిపోయిన విద్యుత్... బీజేపీ చురక



న్యూఢిల్లీ :లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్న మీడియా సమావేశంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఆయన మాట్లాడుతుండగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయన మాట్లాడేందుకు కాసేపు అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత రాహుల్ గాంధీ మాట్లాడుతూ... ప్రస్తుతం ఈ కరెంట్ కోతకు అదానీ పవర్, మోదీ పవర్ కారణమని ఆరోపించారు.రాహుల్ సమావేశంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంపై బీజేపీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. ప్రధాని మోదీ గురించి రాహుల్ గాంధీ అబద్ధాలు చెప్పారని, ఆయన ప్రెస్ మీట్‌లో కాసేపటికే కరెంట్ వచ్చిందని బీజేపీ నేత సంబిత్ పాత్ర గుర్తు చేశారు. రాహుల్ గాంధీ మాట్లాడుతున్న సమయంలో ఆ పార్టీ నేత జైరాం రమేశ్ కూడా పక్కనే ఉన్నారని... రాహుల్ ను ఆపలేక ఆయనే విద్యుత్ ప్లగ్‌ను తీసేసి ఉంటారని ఎద్దేవా చేశారు.త్వరలో ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలకు అంతరాయం కలిగించేందుకు కొవిడ్ సహా ఎన్నో అంశాల గురించి అవాస్తవాలను మాట్లాడుతూ మోదీ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు అదానీ వ్యవహారాన్ని రాహుల్ గాంధీ వినియోగించుకుంటున్నారని విమర్శించారు.

# డిసెంబర్ 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



అమరావతి :తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ముఖ్యంగా రెవెన్యూ సవరణల్లో కీలకమైన ఆర్వోఆర్ చట్టాన్ని ఆమోదించనున్నారు. దీని ద్వారా భూ సమస్యలకు చెక్ పెట్టొచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది.అదే విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణనపై చర్చించి ఆమోదించనున్నారు. దీని ఆధారంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో రైతు భరోసా, ఆసరా పింఛన్ల పెంపుపైనా అసెంబ్లీలో తీర్మానం చేసే అవకాశం ఉంది.ఇది ఇలావుండగా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. డిసెంబర్ 7వ తేదీతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతుంది. ఆలోపే కేబినెట్ విస్తరణ జరుగుతుందని సమాచారం.ప్రస్తుతం ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు. ఈ నేపథ్యంలో ఈ జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాధాన్యత దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ముర్ము రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ధనసరి అనసూయ (సీతక్)క స్వాగతం పలికారు. నగర మేయర్ విజయలక్ష్మి గద్వాల, ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, త్రివిధ దళాలకు చెందిన అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# తెలంగాణలో భగభగమంటూ మండిన హనుమంతుడి విగ్రహం: గర్భగుడిలో- ఊరికి అరిష్టం



హైదరాబాద్ : తెలంగాణలోని ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దిగ్భ్రాంతికర ఘటన చోటు చేసుకుంది. ఓ ఆలయంలో అగ్నికీలలు వ్యాపించాయి. హనుమంతుడి విగ్రహం మంటలబారిన పడింది. భగభగమంటూ మండిపోయి ంది. పూర్తిగా దగ్ధమైంది. ఉన్నట్టుండి మంటలు చెలరేగడం పట్ల స్థానికుల్లో భయాందోళనలు వ్యక్తమౌతోన్నాయి. జిల్లాలోని మహాదేవ్‌పూర్ మండలం అంబటిపల్లిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రఖ్యాత అమరేశ్వర స్వామివారి ఆలయం ఉన్నది ఈ గ్రామంలోనే. రోజూ భక్తులు ఆలయానికి వస్తుంటారు. ప్రత్యేక పూజలు చేస్తుంటారు. కార్తీకమాసం కావడం వల్ల భక్తుల తాకిడి రోజువారీ కంటే అధికంగా ఉంటోంది.ఈ ప్రాంగణంలో గల ఉపాలయాల్లో ఒకటైన ఆంజనేయ స్వామి గర్భగుడిలో అంతుచిక్కని విధంగా అగ్నికీలలు వ్యాపించాయి. హనుమంతుడి విగ్రహం పూర్తిగా దగ్ధమైంది. మంటలు చెలరేగినట్లు సమాచారం తెలిసిన వెంటనే గ్రామస్తులు హుటాహుటిన ఆలయానికి చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు.మంటల వల్ల గర్భగుడి మొత్తం పొగచూరింది. అక్కడి వస్తువులు, పూజా సామాగ్రి అగ్నికి మొత్తం అహూతి అయింది. స్వామివారి వస్త్రాలు కాలిపోయాయి. ఇది ప్రమాదమా? లేక కుట్రా అనేది తేలట్లేదు. ఉద్దేశపూరకంగా ఎవరైనా నిప్పంటించి ఉంటారా? లేక దీపాల వల్ల మంటలు అంటుకుని ఉంటాయా? అనేది నిర్ధారణ కావట్లేదు. హనుమంతుడి విగ్రహం మాత్రమే ఉన్నట్టుండి మంటల బారిన పడటం పట్ల గ్రామస్తుల్లో భయాందోళనలు వ్యక్తమౌతోన్నాయి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అంజన్న విగ్రహం దగ్ధం కావడం ఊరికి అరిష్టం అనే ఆందోళన నెలకొంది. కాగా ఈ ఘటనపై గ్రామస్తులు, ఆలయ అర్చకులు, దేవస్థానం కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు.

# చంద్రబాబు ముందు పెను సవాల్.. ! జగన్ పై చర్యలా ? వదిలేస్తారా ?



అమరావతి : ఏపీలో కూటమి సర్కార్ అధికారం చేపట్టిన తర్వాత నుంచీ పలు సవాళ్లు ఎదుర్కొంటున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఇప్పుడు మరో పెను సవాల్ ఎదురుకాబోతోంది. ఇప్పటికే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై కొరడా ఝుళిపిస్తున్న వీరికి ఇప్పుడు మరో కీలక అంశంలో చర్యలు తీసుకోవాలా వద్దా అనే మీమాంస ఎదురుకాబోతోంది. దీనికి అమెరికా కోర్టులో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం అదానీపై జరుగుతున్న విచారణ కేంద్ర బిందువు కానుంది.గతంలో భారత్ లో సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం మన దేశంతో పాటు అమెరికాకు చెందిన పలువురు పెట్టుబడిదారులు ముందుకొచ్చారు. అయితే అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం అదానీతో పాటు మరికొం దరు గ్రూప్ ఉద్యోగులు పలు రాష్ట్ర ప్రభుత్వాలకు భారీగా లంచాలు ఇచ్చి సదరు ప్రాజెక్టులకు అనుమతులు సంపాదించారు. ఇలా సంపాదించిన అనుమతులపై అమెరికా పెట్టుబడిదారులు అక్కడి కోర్టుల్ని ఆశ్రయించారు. దీంతో ఈ వ్యవహారంలో గౌతం అదానీపై అమెరికా ఎఫ్ఐబీ అభియోగాలు మోపింది. వీటిపై అమెరికా కోర్టు స్పందించి అదానీ అరెస్టుకు ఆదేశాలు ఇచ్చిందన్న వార్తలు వస్తున్నాయి.ఈ నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వంలో సీఎంగా ఉన్న జగన్ ను పలుమార్లు కలిసి ఈ సోలార్ ప్రాజెక్టుల కోసం ఒప్పందాలు కుదుర్చుకున్న గౌతం అదానీ ఇందుకోసం రూ.1750 కోట్లు లంచాలుగా చెల్లించినట్లు ఎఫ్బీఐ చెబుతోంది. దీంతో ఇప్పుడు ఏపీకి సంబంధించి ఆ ఒప్పందాల్లో అవినీతి సొమ్ము అందుకున్న వైసీపీ ప్రభుత్వ పెద్దల విషయంలో చంద్రబా బు ప్రభుత్వం ఏం చేయబో తోందన్న చర్చ మొదలైంది. సాధారణంగా అయితే ఇలాంటి పాయింట్ దొరికితే చంద్రబాబు దూకుడుగా ముందు కెళ్లేవారు. కానీ ఇప్పుడు అక్కడ ఉన్నది అదానీ.ఇప్పటికే రాష్ట్రంలో పలు ప్రాజెక్టుల ఏర్పాటు కోసం అదానీ గ్రూప్ తో ఏపీ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇవన్నీ అమల్లో ఉన్నాయి. అలాగే రాష్ట్రం లోని కృష్ణపట్నం, గంగవరం పోర్టుల్ని అదానీ గ్రూప్ లీజుకు తీసుకుని నిర్వహిస్తోంది. దీంతో పాటు మరిన్ని ప్రాజెక్టులు పెట్టేందుకు ఇచ్చిన ప్రతిపాదనలు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కోర్టు విచారణ సాకుతో జగన్ పై చర్యలు తీసుకోవడం మొదలుపెడితే ఇది అంతిమంగా గౌతం అదానీ మెడకు చుట్టుకుంటుంది. దీంతో చంద్రబాబు జగన్ పై చర్యలు తీసుకునే సాహసం చేస్తారా లేదా అన్న చర్చ జరుగుతోంది.

# ఆంధ్ర రాష్ట్రాన్ని అదానీ రాష్ట్రంగా చేశాడు.. జగన్ పై షర్మిల ఫైర్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అవినీతిపై నేడు అంతర్జాతీయంగా చర్చ జరుగు తోందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శిం చారు. ఇది ఒక్క జగన్ కుటుంబానికి మాత్రమే అవమానం కాదని మొత్తం ఆంధ్ర రాష్ట్రానికి, భారత దేశానికే అవమాన కరమని అన్నారు. అదానీ గ్రూప్ లంచాల వ్యవహారంలో జగన్ కు రూ.1,750 కోట్ల ముడుపులు ముట్టాయనేది స్పష్టంగా తేలిపోయిందని పేర్కొన్నారు. జగన్ పేరు మాత్రమే బయటపెట్టలేదు తప్ప ఆయనకే లంచం ముట్టిందని అమెరికా స్పష్టంగా వెల్లడించిందని అన్నారు.అదానీ స్వయంగా ఏపీ ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తితో రూ.1,750 కోట్లకు డీల్ కుదుర్చుకున్నాడని, దీంతో అదానీ కంపెనీతో ఏపీ ప్రభుత్వం 25 ఏళ్లకు ఒప్పందం కుదుర్చు కుందని ఆరోపించారని గుర్తుచేశారు. జగన్ తన స్వార్థం కోసం దండుకున్న లంచంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలపై ఎంత భారం పడుతుందనేది ఆలోచించలేదన్నారు. లంచం తీసుకుని సోలార్ పవర్ ను అధిక ధరకు కొనుగోలు చేశాడని షర్మిల మండిప డ్డారు. జగన్ కు ముట్టిన 1750 కోట్లకు బదులుగా రాష్ట్ర ప్రజలపై రాబోయే రోజుల్లో రూ.లక్ష కోట్ల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఎప్పుడూ విశ్వసనీయత అంటూ కబుర్లు చెబుతారని గుర్తుచేస్తూ.. అదానీ కంపెనీ విషయంలో లంచం పుచ్చుకుని జగన్ తన విశ్వసనీయతను తనే కాలరాసుకున్నారని విమర్శించారు. అదానీ దేశం పరువు తీస్తే జగన్ ఆంధ్ర రాష్ట్ర పరువును గంగలో కలిపాడని మండిపడ్డారు. అదానీ కంపెనీతో జగన్ చేసుకున్న డీల్స్ లో ఇదొకటి మాత్రమేనని, బయటకు రాని డీల్స్ ఇంకా ఎన్ని ఉన్నాయోనని షర్మిల సందేహం వ్యక్తం చేశారు. గంగవరం పోర్టులో ప్రభుత్వానికి పది శాతం వాటా ఉండేదని షర్మిల గుర్తుచేశారు. ఈ పోర్టు మళ్లీ ప్రభుత్వం చేతికి రావాలని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తపన పడ్డారని చెప్పారు. అయితే, వైఎస్ జగన్ సీఎం అయ్యాక గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను నామమాత్రపు ధరకే గౌతమ్ అదానీకి కట్టబెట్టారని ఆరోపించారు.దాదాపు 9 వేల పైచిలుకు విలువైన వాటాను అదానీకి కేవలం రూ.640 కోట్లకు అమ్మేశారని మండిపడ్డారు. ఈ డీల్ లో ఎంత లంచం వచ్చిందో జగన్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇలాంటి డీల్స్ ఎన్నో కుదుర్చుకున్నారని, వాటిలో ఎంత లంచాలు తీసుకున్నారో విచారించే వారేలేరని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టులు, డేటా సెంటర్ ఏర్పాటు, సబ్ మెరైన్ డీల్.. ఇలా ప్రాజెక్టులన్నీ అదానీకి కట్టబెట్టారని షర్మిల ఆరోపించారు. అదానీకి అప్పగించిన డీల్స్ అన్నింటినీ రద్దు చేసి, అదానీ గ్రూప్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని షర్మిల డిమాండ్ చేశారు.జగన్ అవినీతిపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. అదానీ అవినీతిపై ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోదీ విచారణ జరిపించాలని, లేకపోతే మోదీ అవినీతిలో కూరుకుపోయారని భావించాల్సి ఉంటుందని షర్మిల స్పష్టం చేశారు. కేవలం పది పన్నెండేళ్ల వ్యవధిలోనే అదానీ అనే వాడు ప్రపంచ కుబేరుడిగా ఎదిగాడని, దీని వెనక ఎన్ని అవినీతి అక్రమాలు ఉన్నాయో విచారణ జరిపితే బయటపడతాయని షర్మిల చెప్పారు.

# ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీఎండీసీ (ఖనిజాభివృద్ధి సంస్థ)లో మరోసారి ఉద్యోగుల్ని తొలగించారు. గత ప్రభుత్వం (2019-2024) మధ్య పొరుగుసేవలు, కాంట్రాక్ట్ విధానంలో సిఫార్సులతో చేరిన మరో 90 మందిని తొలగిస్తూ ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సిఫార్సులతో ఉద్యోగుల్ని చేర్చుకున్నారు. అప్పటి గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు, పలువురు ప్రజా ప్రతినిధు సిఫార్సులతో వందల మంది ఉద్యోగులు చేరారు. 2019లో ఏపీఎండీసీ ఇసుక వ్యాపారం చేసినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,500 మందిని ఔట్ సోర్సింగ్ కింద ఉద్యోగాల్లోకి తీసుకున్నారు.ఆ తర్వాత ఏపీఎండీసీ ఇసుక వ్యాపారం నుంచి జేపీ సంస్థకు అప్పగించిన తర్వాత.. వారిలో కొందరు ఉద్యోగుల్ని తొలగించారు. వీరిలో మరికొ ందర్ని ప్రజా ప్రతినిధుల సిఫార్సులతో ఏపీఎండీసీలో కొనసాగి ంచారు. వీరితో పాటుగా అప్పటి పెద్దలు సూచించిన వారిని ఏపీఎం డీసీలో వివిధ క్యాడర్లలో ఉద్యోగులుగా నియమించారు. వీరు గత ఐదేళ్ల పాటూ ఉద్యోగాల్లో కొనసాగారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంట్రాక్ట్ గడువు ముగియడంతో.. వాళ్లను మళ్లీ రెన్యువల్ చేయకపోవడంతో వారిని కొంతమంది ఉద్యోగాల నుంచి వెళ్లిపోయారు.ఇంకా ఏపీఎండీసీలో కొందరు మిగిలి ఉండటంతో ఇప్పటికే రెండు దఫాలుగా ఇప్పటి వరకు దాదాపుగా 150 మందిని తొలగించారు. తాజాగా ప్రభుత్వం ఏపీఎండీసీ ప్రధాన కార్యాలయం, మంగంపేట ముగ్గురాయి, చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ప్రాజెక్టులో పనిచేస్తున్న మిగిలిన 90 మందిని తొలగించింది. తాజాగా తొలగించిన ఉద్యోగుల్లో ఇద్దరు, ముగ్గురు దాదాపు పదేళ్ల కుపైగా పనిచేస్తున్న వారు కూడా ఉన్నారు. అయితే వీరిని మానవ వనరుల విభాగం ఉద్దేశపూర్వకంగా 2019-24 ఉద్యోగుల జాబితాలో చూపించి.. తొలగించేలా చేసిందనే ఆరోపణలు వస్తున్నా యి. గతంలో తీసుకున్నట్లుగా వందల మందిని కాకుండా.. అవస రమైన మేరకు మాత్రమే పరిమితంగా కొందరు ఉద్యోగులను పొరుగుసేవల కింద తీసుకోనున్నట్లు తెలుస్తోంది.మరోవైపు ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్తుల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్ విలువల సవరింపు అమలును నెలపాటు వాయిదా వేసింది. గత ప్రభుత్వంలో కొన్ని ప్రాంతాల్లో పెంచిన రిజిస్ట్రేషన్ విలువలను తగ్గించి.. అభివృద్ధి ప్రాతిపదికన ఇతర చోట్ల పెంచాలని నిర్ణయిం చింది. ఇప్పటికే కసరత్తు ప్రారంభించి.. డిసెంబరు 1 నుంచి సవరించిన విలువల్ని అమలు చేయాలని భావించారు. రాష్ట్రవ్యా ప్తంగా సబ్ రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్ విలువల్ని శాస్త్రీయంగా నిర్ధారిం చేందుకు అనువుగా.. వారికి తగిన సమయం కల్పించే ఉద్దేశంతో సవరింపును వాయిదా వేశారు. వాస్తవంగా డిసెంబరు 1ను కాకుం డా మరో నెల వరకు వాయిదా వేశారు. ఎలాంటి గందరగోళం లేకుండా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

# టీటీడీలో అన్యమతస్థుల లెక్క తేలింది.. ఎంతమంది ఉన్నారో తెలుసా!




అమరావతి : టీటీడీలో ఉన్న అన్యమతస్థుల అంశంలో నూతన పాలకమండలి కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా అన్యమతస్థులు ఎంతమంది టీటీడీలో పనిచే స్తున్నారో తేల్చే పనిలో ఉంది టీటీడీ. ఈ మేరకు వివిధ విభాగాల్లో 31బంది ఉన్నట్లు గుర్తించారు. టీటీడీలో ఇంకా ఇతర మతాలను అనుసరించే వారు ఉన్నట్లు చెబుతున్నారు. అందరిని గుర్తించి ప్రభుత్వానికి ఓ నివేదికను పంపే అవకాశం ఉంది అంటున్నారు.నూతనంగా ఏర్పాటైన టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయం తీసుకుంది. టీటీడీలోని పలు విభాగాల్లో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆ దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే టీటీడీలో అన్యమతస్తులు 31 మంది పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. టీటీడీలోని వివిధ విభాగాల్లో 31 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నట్లు అధికారికంగా గుర్తించారు అధికారులు.టీటీడీలోని ఈ 31మందిలో 2007 వరకు 27 మంది.. అనంతరం నలుగురు ఉద్యోగాలు పొందినట్లు తెలుస్తోంది. మినిస్టీరియల్ విభాగంలో పది మంది.. వైద్యంలో ఏడుగురు.. రవాణా, గార్డెనింగ్‌లలో నలుగురేసి చొప్పున.. ఇంజినీరింగ్‌లో ముగ్గురు.. విద్యాశాఖలో ఇద్దరు.. కళ్యాణకట్టలో ఒకరు ఉన్నట్లు గుర్తించారు. వీరి అధికారిక ధ్రువపత్రాల ప్రకారం హిందూయేతరులుగా తేల్చారు. హిందూ విశ్వాసాలకు దూరంగా ఉంటూ, ఇతర మతాలను అనుసరించేవారూ టీటీడీలో ఇంకా ఎక్కువ మందే ఉన్నారనే ప్రచారం కూడా ఉంది.అలాగే టీటీడీ ఈవో జే శ్యామలరావు అన్యమతస్థుల అంశంపై స్పందించారు. టీటీడీ పరిధిలో 31 నుంచి 36 మంది అన్యమతస్థులు ఉన్నట్లుగా నివేదికలు అందాయని చెబుతున్నారు. కాకపోతే వారంతా ఆలయ విధుల్లో లేరని.. ఈ అంశంపై ఇప్పటికే న్యాయస్థానంలో రెండు కేసులు నడుస్తున్నాయని చెప్పారు.ఈ నెల 18న జరిగిన టీటీడీ నూతన పాలకమండలి తొలి సమావేశంలో అన్యమతస్థులు విధులు నిర్వహించరాదని తీర్మానించిన సంగతి తెలిసిందే. వారిని ఇతర శాఖలకు బదిలీ చేస్తారా.. వీఆర్‌ఎస్‌కు అవకాశమిస్తారా అన్నది ఇప్పటి వరకు స్పష్టత లేదు. ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి ఉత్తర్వులు కూడా రాలేదు. ఈ విషయమ్మై వెంటనే నిర్ణయాలు తీసుకోలేమని.. కోర్టు ఆదేశాలకు లోబడి ముందుకెళ్లాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. మొత్తం మీద టీటీడీలో అన్యమస్థతల అంశంపై ఫోకస్ పెట్టారు.మరోవైపు టీటీడీలో పనిచేస్తున్న అన్యమతస్థుల విషయంలో నూతన పాలకమండలి తీసుకున్న నిర్ణయం సమర్థనీయం అన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. ఎక్కడైనా ప్రార్థన మందిరాల దగ్గ ఆయా మతస్థులు ఉంటేనే బాగుంటుందనే అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఏ మతానికైనా ఇది వర్తిస్తుందని.. తిరుమల పర్యాటక ప్రదేశం కాదని, హిందూ ధర్మం మీద విశ్వాసం లేనివారు ఇక్కడకు రావాల్సిన అవసరం లేదన్నారు. తిరుమలలో రాజకీయపరమైన ఉపన్యాసాలు, అభిప్రాయాలు వ్యక్తం చేయకుండా టీటీడీ పాలకమండలి నిర్ణయాన్ని స్వాగతించారు. ఒకవేళ ఎవరైనా రాజకీయపరమైన వ్యాఖ్యలు చేస్తే.. అలాంటివారిపై కేసులు పెట్టడంతోపాటు కఠినచర్యలు తీసుకోవాలి అన్నారు. అవసరమైతే అలాంటి నేతలకు ప్రత్యేక దర్శనాలు లేకుండా చూడాలి అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఇజ్రాయేల్ ప్రధాని నెతన్యాహుకు బిగ్ షాక్.. ఐసీసీ అరెస్ట్ వారెంట్




న్యూఢిల్లీ : గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయేల్‌లోకి హమాస్ సాయుధులు చొరబడి.. నరమేధానికి తెగబడి 1,200 మందిని ఊచకోత కోశారు. మరో 250 మందిని బందీలుగా తీసుకెళ్లారు. ఈ ఘటన యావత్తు ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. హమాస్ మారణ హోమా నికి ప్రతీకారంగా ఇజ్రాయేల్ యుద్ధం ప్రకటించింది. గాజాపై ఏడాది కిపైగా భీకర దాడులతో విరుచుకు పడుతోంది. దీంతో అక్కడ అత్యంత అమానవీయ పరిస్థితులు నెలకున్నాయి. ఈ క్రమంలో ఐసీసీలో ఇజ్రాయేల్ యుద్ధ నేరాలకు పాల్పడుతున్నట్టు ఫిర్యాదు చేశారు.ఇజ్రాయేల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఆయనకు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) అరెస్టు వారెంట్ జారీ చేసింది. గాజాలో యుద్ధ నేరాలు, అమానుష చర్యలకు సంబంధించి నెతన్యా హుతో పాటు ఇజ్రాయేల్ రక్షణశాఖ మాజీ మంత్రి యోవ్ గ్యాలంట్, హమాస్ నేతలు మహ్మద్ డెయిఫ్, యహ్యా సిన్వర్, ఇస్మాయిల్ హనియేలకు రెస్ట్ వారెంట్లు జారీ అయ్యాయి. నెతన్యాహు, గ్యాలంట్‌లు.. గాజాలో హత్యలు, హింస, అమాన వీయ చర్యలతోపాటు ఆకలిచావుల వంటి యుద్ధ నేరాలకు పాల్పడినట్లు ఐసీసీ ఆరోపించింది. అరెస్టు వారెంట్ జారీ అయిన హమాస్ నేతల్లో సిన్వర్, హనియే ఇప్పటికే ఇజ్రాయేల్ దాడుల్లో చనిపోవడం గమనార్హం.ఇక, తనకు ఐసీసీ అరెస్టు వారెంట్ జారీచేయడంపై ఇజ్రాయేల్ ప్రధాని నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐసీసీ చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. " అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు తప్పుడు, అసంబద్ధ ఆరోపణలను ఇజ్రాయేల్ పూర్తిగా తిరస్కరిస్తోంది.. ఇది పక్షపాత, వివక్షాపూరిత రాజకీయ సంస్థ.. గాజాలో మేము చేస్తున్న యుద్ధం కంటే ఏ యుద్ధం కూడా గొప్పది కాదు" ఈ మేరకు ఇజ్రాయేల్ ప్రధాని కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇదే సమయంలో ఈ ఏడాది మేలో ఐసీసీ ప్రాసిక్యూటర్ కరీం ఖాన్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల దర్యాప్తు అంశాన్ని ఇజ్రాయేల్ ఎత్తి చూపింది. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను ఖండించిన ఖాన్... విచారణకు సహకరిస్తానని చెప్పారు.నెతన్యాహు మాట్లాడుతూ.. 'అంతేకా దు, ఇజ్రాయేల్‌కు వ్యతిరేకంగా వచ్చిన ఈ దారుణమైన నిర్ణయం మన దేశాన్ని అన్ని విధాలుగా రక్షించుకోకుండా నిరోధించదు.. అది నన్ను అడ్డుకోలేదు.. మేము ఒత్తిడికి లొంగం' అని ప్రకటించారు.అటు, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సైతం.. విమర్శలు గుప్పించారు. అంతర్జాతీయ నేర న్యాయస్థానం నిర్ణయం దారుణమైందని ఆయన ధ్వజమెత్తారు. "ఐసీసీ నిర్ణయం సమంజసం కాదు.. అరెస్ట్ వారెంట్ విషయంలో ఇజ్రాయేల్, హమాస్ మధ్య సమానత్వం లేదు.. ఇజ్రాయేల్ భద్రతకు ఎదురయ్యే ముప్పునకు వ్యతిరేకంగా మేము ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అని బైడెన్ అన్నారు. అటు, అమెరికా జాతీయ భద్రతా మండలి సైతం కోర్టు నిర్ణయాన్ని తిరస్కరిస్తూ ప్రాథమికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. 'అరెస్ట్ వారెంట్ల కోరేందుకు ప్రాసిక్యూటర్ హడావిడి చేయడం.. ఈ నిర్ణయానికి దారితీసిన వివాదాస్ద ప్రక్రియ లోపాల గురించి మేము తీవ్రంగా ఆందోళన చెందుతున్నాం' అందులో పేర్కొంది.ఐసీసీ వారెంట్‌లో నెతన్యాహు, గ్యాలంట్‌లకు అరెస్ట్ ముప్పు ఉంది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఏర్పాటుపై సంత కాలు చేసిన 124 సభ్య దేశాల్లో ఏదైనా దేవంలో వీరు పర్యటిస్తే అక్కడ అరెస్ట్ చేసే అవకాశం ఉంటుంది. అంతేకాదు, ప్రజా స్వామ్యం, పశ్చిమ దేశాలకు చెందిన మిత్రదేశాధి నేతపై కోర్టు అభియోగాలు మోపడం 22 ఏళ్ల ఐసీసీ చరిత్రలో ఇదే మొదటిసారి.

# ట్రంప్‌కి గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కాల్.. ఇంతలో లైన్‌లోకి వచ్చిన మస్క్!




న్యూఢిల్లీ :అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్.. భారత సంతతికి చెందిన కమలా హ్యారిస్‌పై విజయం సాధించి.. రెండో సారి వైట్‌హౌస్‌లో అడుగుపెడుతున్నారు. దీంతో ఆయనకు ప్రపంచ నాయకులు, వ్యాపార ప్రముఖులు ఫోన్లు చేసిన అభినందనలు తెలుపుతున్నారు. వచ్చే జనవరి 20న ట్రంప్ బాధ్యతలు చేపడతారు. అయితే, ఎన్నికల్లో ట్రంప్ గెలుపుకోసం పనిచేసిన వ్యక్తుల్లో ఎలాన్ మస్ ఒకరు. తన మద్దతు ప్రకటించడంతోనే సరిపెట్టలేదు.. ప్రచారం కూడా చేశారు.అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్‌నకు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కాల్ చేశారు. రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైనందకు ట్రంప్‌కి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అయితే, ఈ సంభాషణలో ప్రపంచ కుబేరుడు టెస్లా అధినేత ఎలాన్ మాస్క్ చేరారు. ఎన్నికల ప్రచారం సమయంలో గూగుల్‌పై మస్క్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ట్రంప్ గురించి సెర్చ్ విషయంలో తప్పుడుగా చూపిస్తున్నట్లు మస్క్ ఆరోపించారు. ట్రంప్ కోసం సెర్చ్ చేస్తే, కమలా హ్యారిస్‌కు సంబంధించిన వార్తలు వస్తున్నాయి.. కానీ ఆమె కోసం సెర్చ్ చేస్తే ట్రంప్ సమాచారం రావడం లేదని ఓ యూజర్ చేసిన ట్వీట్‌ను మస్క్ రీట్వీట్ చేశారు.ఈ నేపథ్యంలో పిచాయ్, ట్రంప్, మస్క్ మధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణకు ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, వీరి సంభాషణ సారాంశం ఏంటి అనేది తెలియరాలేదు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌కి మద్దతుగా నిలిచిన ఎలాన్ మస్క్.. ఆయనతో కలిసి ప్రచారంలోనూ పాల్గొన్నారు. ఇరువురి మధ్య బలమైన సంబం ధాలు ఏర్పడ్డాయి. అధ్యక్ష ఎన్నికల ముందు ప్రపంచ దేశాధినేతలతో ఫోన్ కాల్‌లో మాట్లాడిన మస్క్.. ఎన్ని కలకు సంబంధించి పలు అంశాల ను వారితో పంచుకున్నారు. ట్రంప్‌న కు అత్యంత సన్నిహితుడిగా మార డంతో ఈ బిలియనీర్‌ను అందరూ 'ఫస్ట్ బడ్డీ'గా పిలుస్తుం టారు.ఈ క్రమంలో స్పేస్‌ఎక్స్‌కు చెందిన స్టార్‌షిప్ రాకెట్ భారీ ప్రయోగాన్ని ఇద్దరు కలిసి ప్రత్యక్షంగా వీక్షించారు. అయితే,టెక్సాస్‌లోని బ్రౌన్స్‌విల్లే వేదికగా నిర్వహించిన ఈ ప్రయోగం తొలి దశ విఫలం కాగా... రెండో దశలో విజయవం తమైంది. ట్రంప్ క్యాబినెట్‌లోనూ మస్క్‌కు అవకాశం లభిం చింది. భారత సంతతి వ్యాపారవేత్త వివేక్ రామ స్వామితో కలిసి 'ప్రభుత్వ సమర్థత విభాగానికి (అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషి యెన్సీ) నాయకత్వం ఆయన వహించబో తున్నారు. ఈ విషయాన్ని ట్రంప్ తన ఎన్నికల ప్రచార సమయంలోనే ప్రకటన చేశారు. ఎన్నికల్లో మద్దతు ఇచ్చి.. ట్రంప్ పార్టీకి మస్క్ భారీ విరాళం అందజేశారు. దీనికి కృతజ్ఞతగా మస్క్‌కు కీలక పదవి కట్టబెట్టారు ట్రంప్. అంతేకాదు, ఆయనను వదిలిపెట్టడం లేదు. ప్రతిచోటకు ఆయన్ను వెంటేసుకెళ్తున్నారు.

# ఏపీలో మరో భారీ పెట్టుబడి.. ఏకంగా రూ.1.87 లక్షల కోట్లు, లక్షమందికి ఉద్యోగాలు



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల వెల్లువ కొనసాగు తోంది. ఇప్పటికే ఎన్నో కంపెనీలు.. ఆంధ్రప్రదే శ్‌లో పెట్టుబడులు పెడతామని ముం దుకు రాగా.. తాజాగా ఎన్టీపీసీ మరో భారీ ఒప్పందాన్ని ఏపీ ప్రభుత్వంతో కుదుర్చు కుంది. ఏకంగా రూ.1.87 లక్షల కోట్లు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సర్కార్‌తో ఒప్పందం చేసుకుంది. ఏపీ ప్రభుత్వ భాగస్వా మ్యంతో పునరుత్పాదక రంగంలో ప్రాజెక్టులు పెట్టేందుకు ఎన్టీపీసీ సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ముఖ్యమంత్రితో ఎన్టీపీసీ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ, విదేశాల కంపెనీలు ఇప్పుడు ఏపీ వైపు చూస్తున్నాయి. పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న కంపెనీలు అన్నీ.. చంద్రబాబు నేతృత్వం లోని కూటమి సర్కార్‌తో ఒప్పందం చేసుకుంటు న్నాయి. ఈ క్రమంలోనే తాజాగా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ ముందుకు వచ్చి ఏపీలో భారీ పెట్టుబడికి సిద్ధం అయింది. ఈ నేపథ్యంలోనే తాజాగా రూ.1.87 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలోనే మేరకు గురువారం ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు లోకేష్, గొట్టిపాటి రవి సమక్షంలో ఒప్పందం చేసుకున్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే 25 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.20,620 కోట్ల ఆదాయం రానున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిం చాయి. అంతేకాకుండా ఎన్టీపీసీ పెట్టే పెట్టుబడులతో 1.06 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు చెప్పాయి. ఈ మేరకు ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్‌జీఈఎల్)- న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఈడీసీఏపీ) మధ్య.. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో సత్ఫలితాలు ఉంటా యని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వర్గాలు తెలి పాయి. ఏపీలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఎన్టీపీసీ సంస్థ తన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ పెట్టుబ డులు పెట్టేందుకు ముందు కొచ్చింది.ఈ జాయి ంట్ వెంచర్ ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలిపేందుకు కీలక అడుగు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పా దక విద్యుత్ రంగ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి ఏపీ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. భవిష్యత్ అంతా పునరుత్పాదక విద్యుత్ రంగానిదేనని ఆయన వెల్లడించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశను 2027 ఏప్రిల్-మే నాటికి పూర్తి చేయ్యాలని సీఎం తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించని ఇంధన వనరుల ఉత్పత్తికి కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వ సహకారం ఎప్పుడూ ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# Dramatic Satellite Shows Bomb Cyclone Hitting California!



The bomb cyclone is a whirlwind of chaos and strength that spans the Pacific, and seeing it from space is like experiencing the wrath of nature. This horrible storm and its atmospheric river serve as an example of the fierce forces at work in our environment. California and its neighboring states are taking notice of the bomb cyclone, which is presently off the Pacific Northwest coast and is producing a combination of risks, high winds, and heavy rain.The National Oceanic and Atmospheric Administration's satellite captured the storm's enormous size, which is just astounding. The cyclone's counterclockwise circulation sends precipitation from the tropics, flooding the region with rain and snow, and winds create swells of over 20 feet. It acts as a reminder of how inconsequential we are in comparison to the sheer power of nature. Due to its distance from the coast, the hurricane's immediate impact has been significantly reduced, even though it still leaves a lot of drama in its wake.This bomb cyclone is only the beginning, marking the first major atmospheric river of the season after a pair of unusually wet winters. While Californians brace for more storms, the return of these extreme weather events brings a mixture of relief and dread-after all, who can forget the floods and power outages of the past few years? With wave swells, gusty winds, and the looming threat of heavy rain, this storm is making its debut as one for the books.So, as nature throws its might across the Pacific, we're reminded that it doesn't always take a hurricane to cause a commotion. Sometimes, a bomb cyclone just wants to make a splash!

## Undersea data cable between Finland and Germany broken!

Local telecommunication firms have revealed damages to two crucial internet cables beneath the Baltic Sea, raising alarms over the security of undersea infrastructure. There's a growing suspicion pointing towards the involvement of Russian forces in these incidents. Such disruptions come at a critical juncture, notably as Finland and Sweden, having recently joined NATO within the last two years, have been proactive educating their citizens on wartime safety measures through the distribution of informational booklets.In a separate but connected event, Tele2 Lithuania disclosed that an underwater internet cable linking Lithuania and Sweden suffered damages on a Sunday morning, leading to significant internet traffic disruptions. The company has clarified that the disturbance stemmed not from equipment malfunction but from direct damage to the cable itself. This incident underscores the vulnerability of undersea communication lines that are pivotal for global connectivity.Adding to the concerns, another incident was reported by Finland-based Cinia, involving a cable that runs between Finland and Germany. This damage, confirmed on a Monday, adds another layer of complexity to the situation, given this cable's critical role in connecting Finland to Central Europe. While the extent of the damage is still under assessment, Cinia's acknowledgment highlights the broader implications for internet connectivity in the region.The strategic significance of these cables cannot be understated, as they lie approximately 60-65 miles apart in a zone recently highlighted by the US for Russian naval activities.

# Woman Uses Cyanide to Murder Friends!

In a shocking revelation from Thailand, Sararat Rangsiwutthaporn has been handed a death sentence by a court for the murder of 14 friends through cyanide poisoning. Sararat, who struggled with a gambling addiction, resorted to borrowing money from her acquaintances. When it came time to repay her debts, she chose a grim method of eliminating her creditors. By lacing their meals and beverages with cyanide, she not only silenced their requests for repayment but also took the opportunity to rob them of their possessions.The case came to light following the mysterious death of



Siripun Khanwang, another one of Sararat's friends, last year. Suspecting foul play in her demise, Siripun's family initiated a police complaint, leading to an investigation that unveiled the grim method of murder. The authorities discovered that Siripun had been killed with cyanide, a discovery that blew the case wide open.This gruesome strategy of dealing with financial obligations through murder has led to Sararat's conviction. The court, after examining the evidence, confirmed her guilt in the deaths of her 14 friends, culminating in her receiving the death penalty. The verdict serves as a grim reminder of the lengths to which some will go to evade their responsibilities, leaving a trail of sorrow and loss in their wake.

# What is the top 10 cities of the world?



For over a decade, London has proudly held the title of the World's Best City, once again topping the list in the 2025 'World Best Cities Survey.' This prestigious ranking, put together by Resonance Consultancy with Ipsos's collaboration, places New York and Paris in second and third places, respectively. London's sustained leadership in this ranking highlights its global appeal and multifaceted strengths across various sectors.Continuing the list, other global powerhouses like Tokyo, Singapore, Rome, Madrid, Barcelona, Berlin, and Sydney fill the subsequent spots, making up the top ten. These cities, renowned for their cultural, economic, and social significance, have been identified through a comprehensive evaluation conducted by Resonance, a leading advisor in real estate, tourism, and economic development. This recognition serves as a testament to the cities' ongoing efforts to enhance their global standing.The survey aimed to determine the most desirable cities worldwide, asking participants which cities they wished to live in, visit, or work in. Garnering responses from 22,000 individuals across 31 countries, the study offers a broad perspective on global city preferences and aspirations. Notably, the United States saw 36 of its cities making it into the top 100, showcasing the country's significant presence in the global urban landscape.In contrast, major Indian cities such as Delhi, Mumbai, Kolkata, Bengaluru, and Hyderabad did not secure a position in the top 100. Chris Fair, CEO of Resonance Consultancy, shared with Reuters news agency that these cities were not included in the list, highlighting the competitive nature of the global city rankings and the challenges faced by cities aiming to break into the top echelons of the list. This absence underscores the ongoing development challenges and the need for continued improvements in various sectors within these cities to enhance their global appeal.

# Unbelievable! Beggar Family Hosts Grand Feast For 20,000 People, Spends 1.25 Crore Rupees



In a heartfelt tribute to his grandmother, a beggar from Gujranwala, Pakistan, stunned the local community by hosting a grand feast for an astonishing 20,000 guests. This remarkable event not only captured the hearts of those who attended but also went viral on social media, sparking widespread admiration and curiosity. People marveled at how a beggar could organize such a massive event, with many taking to social media to express astonishment and respect for his deep love and devotion to his late grandmother.The banquet, held in memory of the man's grandmother who had recently passed away, showcased a lavish spread including traditional dishes like Siri Paye, Murabba, Mutton, non-Bathani Ganj, and an array of meat and sweet dishes. To accommodate the large number of attendees, over 2,000 vehicles were arranged to transport guests to the venue, a vast open field near Gujranwala railway station. Here, guests were treated to a variety of traditional foods, reflecting the rich culinary heritage of the area.As the news of this extraordinary feast spread across social media, people from all walks of life began to share their thoughts. Some questioned how the beggar managed to finance such a grand affair, while others praised the gesture as a beautiful way to honor his grandmother's memory. The event, which reportedly cost around 1.25 crore rupees, has left many in awe of the beggar's ability to fund such an opulent celebration.Adding to the grandeur, the feast included breakfast for guests during the chelum ceremony, with 250 goats served in the evening meal. The spread was diverse, including dishes like Nihari, rice, carrot and apple Murabba, and a variety of drinks, showcasing the generosity and planning that went into the event. This tweet by Shehzad Qureshi highlights the scale of the feast: "Beggars of ??Gujranwala spent 200 million rupees on mother's chelum.800 beggars from all over the country participated, served breakfast for guests in the chelum ceremony, while 250 goats were served in the evening meal. In addition, various species were arranged! #Gujranwala."The viral nature of this story, captured in photos and videos shared online, has not only brought attention to the beggar's profound love and respect for his grandmother but has also sparked discussions about the sources of his funds. Despite the questions surrounding the financing, the event has undeniably touched the hearts of many, showcasing the beggar's deep commitment to honoring his grandmother in a grand and memorable manner.In conclusion, the beggar's grand feast in Gujranwala has become a tale of love, respect, and community, leaving an indelible mark on those who witnessed it. The event, viral on social media, has raised questions and admiration in equal measure, highlighting the power of love and devotion to transcend financial and social boundaries.

# Indian billionaire Gautam Adani Charged In US Over Alleged $250mn Bribery



In a significant development from New York, Indian tycoon Gautam Adani, who leads the Adani Group, faces serious allegations from federal prosecutors. The accusations involve engaging in illicit activities such as bribing officials and deceiving investors to amass funds. This case has also implicated Adani's sibling, Sagar Adani, among a total of seven individuals. According to the charges, the Adani Group and its associates dispensed approximately $265 million in illicit payments to Indian government officials. These payments were reportedly made to clinch solar power contracts anticipated to yield a staggering $2 billion in profits over two decades. Furthermore, it's alleged that the conglomerate shared misleading information with both American and international investors to secure capital.A separate legal battle is unfolding as the Securities and Exchange Commission (SEC) has initiated a civil lawsuit against Adani Green Energy. The lawsuit accuses the company of unlawfully obtaining over $175 million from US investors, contravening American securities regulations. The SEC is pushing for a thorough investigation and has advocated for the imposition of fines and operational restrictions against the company. This move underscores the gravity of the allegations and signals a robust regulatory response to the purported infractions.The legal troubles for the Adani Group extend beyond allegations of bribery and misinformation. New York prosecutors have leveled additional charges against Adani Green Energy for illegitimately sourcing over $3 billion through loans and bonds from various lenders and investors. This accusation further complicates the group's legal entanglements and highlights the extensive nature of the alleged financial manipulations.As these serious allegations surface, the Adani Group has remained silent, offering no response to the charges filed in the United States. This absence of commentary from one of India's most prominent business conglomerates adds a layer of intrigue to the ongoing legal saga. The developments represent a significant challenge for the Adani Group, potentially impacting its operations and reputation on the global stage.In conclusion, the charges against Gautam Adani and the Adani Group in the United States paint a complex picture of alleged financial misdeeds ranging from bribery to fraudulent fund-raising activities. As the legal proceedings unfold, the implications for Adani and its associated entities could be far-reaching, affecting their future business prospects and standing in the international community.

# "Unacceptable!" Nagarjuna's Lawyer Slams Minister

In the courtroom drama of real life, words often wield the sharpest blades. Actor Nagarjuna, known for his composed demeanor, has found himself at the center of a legal storm, taking a stand against remarks made by Minister Konda Surekha. The veteran actor has filed a defamation suit in the Nampally court, marking a significant moment where personal and public reputations intersect. With his family standing by his side, Nagarjuna's fight reflects the toll careless words can take.As Highlighting the severity, he read out Konda Surekha's subsequent apology post on 'X' (formerly Twitter) before the court. While the minister's post sought forgiveness, Nagarjuna's counsel questioned whether an apology could erase the impact of such remarks, especially when they come from someone holding public office. "A responsible minister should measure their words carefully," Ashok Reddy pointed out, advocating for criminal proceedings.


# India slams Canadian report claiming PM Modi was aware of Nijjar murder plot

Amid rising tensions between India and Canada, a Canadian newspaper's article has sparked controversy. The piece in 'The Globe and Mail' suggests that India played a role in the murder Khalistani terrorist Hardeep Singh Nijjar, thereby escalating fears of conflict. It alleges that high-ranking Indian officials, including the National Security Advisor and the Ministry of External Affairs, as well as Prime Minister Narendra Modi, were involved in a plot against Nijjar.The Indian government has voiced its strong disapproval of these claims. The spokesperson for India's Ministry of External Affairs, Randeep Jaiswal, refuted the allegations, stating, "We generally refrain from commenting on media reports. However, we strongly condemn these ludicrous reports targeted at the Canadian government. This kind of misinformation further deteriorates the already strained relationship between the two countries." This reaction underscores the deteriorating diplomatic relations between India and Canada, further complicated by this controversial publica tion. Relations had already been under strain following accusations by Canadian Prime Minister Justin Trudeau last year. He suggested that agents of the Indian government were implicated in Nijjar's murder. The scenario worsened when India's High Commissioner to Canada, Sanjay Kumar Verma, was named as a suspect in the case. In a significant diplomatic move, India then recalled its diplomats, including Verma, and expelled six Canadian diplomats, among them the acting High Commissioner in Delhi. This sequence of events has significantly impacted the diplomatic ties between the two nations, highlighting the sensitivity and complexity of international relations. The publication of the article in 'The Globe and Mail,' which directly implicates Indian lead-



ership in adversarial actions, has only added fuel to the fire of an already tense situation. As both countries navigate this diplomatic quagmire, the international community watches closely.The emergence of such allegations and the consequent reactions underscore the fragile nature of international diplomacy and the potential for media reports to influence bilateral relationships. It is a stark reminder of the need for cautious and responsible journalism, especially when dealing with issues of national security and international relations.

# After Sri Reddy, Mr. Posani Quits YSR Congress



Last week, YSR Congress's unrecognized and unofficial social media warrior Sri Reddy announced that she will no longer post anything about politics. She took retirement from politics for good and vowed not to enter the political arena ever again in the future.Just days after the official communication from Sri Reddy, it is the turn of Posani Krishnamurali to do the honors as he too has announced that he is also no longer bound to speak about politics.Posani sat in front of the media today and spoke at length about quitting politics. He confirmed that he will no longer be speaking about politics in the future and says he is done with the same."I had no official membership with any party in the past anyway. I was speaking my heart out about the party that I liked. But in the future, I will completely stay away from politics. I will no longer address any politically motivated speech or media meeting. I am done with active politics. This isn't because of any threat or anything. I have naturally decided to step away from politics and I want to keep it that way in the future." Posani said.This comes after AP police filed 5 cases against Posani in a single day and vowed to take stern action against him. In this context, he has quickly announced his retirement from politics. This could be a reciproactive action from the standing NDA government in AP as Posani had earlier spoke badly about Chandra babu and Pawan Kalyan's families.


# India-Canada Relations in Turmoil: The Latest Updates

In a recent development, the Canadian government has openly dismissed allegations suggesting the involvement of India's top officials, including Prime Minister Narendra Modi, Foreign Jaishankar and National Security Advisor Ajit Doval in the assassination of Hardeep Singh Nijjar, a recognized Khalistani militant. This statement arrived amidst a burgeoning diplomatic row between India and Canada. Ottawa clarified, emphasizing that such accusations are "completely unfounded and speculative highlighting that no concrete evidence has been brought forward to connect these Indian figures to criminal undertakings on Canadian territory. This clarification came in the wake of speculative media reports that had stirred significant international attention.The speculation originated from a report by "The Globe and Mail," a Canadian newspaper, which cited a senior Canadian national security official alleging involvement by India's Foreign Ministry and National Security Advisor in the plot to eliminate Nijjar. This report also implicated Prime Minister Narendra Modi, there-



by exacerbating the diplomatic friction between Canada and India. India vehemently dismissed the allegations, labeling the report as "absurd" and baseless. The Canadian statement reinforced that its authorities undertook significant measures on October 14th to safeguard public security, yet at no point did they attribute the said criminal acts within Canada to Indian government operatives.Relations between India and Canada have been on thin ice since the previous year following accusations by Canadian Prime Minister Justin Trudeau. He suggested Indian government agents had a hand in Nijjar's murder, leading to an intensification of the diplomatic standoff. The situation further escalated when Canadian authorities named Indian High Commissioner Sanjay Kumar Verma among the suspects in the Nijjar murder case. Consequently, India retaliated by retracting its diplomats from Canada and ousting six Canadian diplomats, including the acting High Commissioner in Delhi. This exchange of diplomatic blows underscores the severity of the dispute stemming from the Nijjar case.The ongoing diplomatic tensions underscore a complex narrative involving allegations, denials, and the intricate dance of international relations. Canada's firm dismissal of the speculative media reports serves as a reminder of the delicate balance that nations strive to maintain on the global stage. The unfolding events will undoubtedly continue to attract international scrutiny as both nations navigate the choppy waters of diplomacy and mutual accusations. This incident not only highlights the specific case of Hardeep Singh Nijjar but also the broader challenges faced in international relations and diplomacy today.







## భారత మహిళా క్రికెట్ దిగ్గజం ఝులన్ గోస్వామికి అరుదైన గౌరవం



భారత మహిళా క్రికెట్ దిగ్గజం ఝులన్ గోస్వామిని కోల్‌కతాలోని ఐకానిక్ ఈడెన్ గార్డెన్స్‌లో అపూర్వ రీతిలో సన్మానించనున్నారు. ఈడెన్ గార్డెన్స్‌లోని ఓ స్టాండ్‌కు భారత మహిళల జట్టు మాజీ కెప్టెన్, పేస్ బౌలర్ ఝులన్ గోస్వామి పేరు పెట్టనున్నారు. ఈ మేరకు బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (సీఏబీ) వెల్లడించింది. క్రికెట్ ఆటకు ఆమె చేసిన అసమానమైన సేవలకు గుర్తింపుగా బీ బ్లాక్ స్టాండ్‌కి ఆమె పేరు పెట్టాలని సీఏబీ ప్రతిపాదించింది.2025 జనవరి 22న ఈడెన్‌లో జరిగే ఇండియా, ఇంగ్లాండ్ టీ20 మ్యాచ్ సందర్భంగా ఈ కార్యక్రమం ఉండనుంది. ఇక ఈడెన్ గార్డెన్స్‌లో ఇప్పటికే మాజీ భారత కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, దివంగత పంకజ్ రాయ్, బీసీసీఐ మాజీ అధ్యక్షులు జగ్‌మోహన్ దాల్మియా, విశ్వనాథ్ దత్‌లతో సహా ఇతర క్రికెట్ దిగ్గజాల పేర్లతో స్టాండ్‌లు ఉన్నాయి.కాగా, మహిళల క్రికెట్‌లో గొప్ప ఫాస్ట్ బౌలర్‌లలో ఒకరైన ఝులన్ గోస్వామి.. భారత మహిళా క్రికెట్ జట్టుతో 20 ఏళ్ల కెరీర్‌ను కలిగి ఉన్నారు. 2002-2022 మధ్య ఆమె 204 వన్డేలు, 68 టీ20లు, 12 టెస్టులు ఆడారు. వన్డేల్లో ఏకంగా 255 వికెట్లు తీసి రికార్డు సృష్టించారు. అన్ని ఫార్మాట్లలో కలిపి మొత్తం 355 వికెట్లు పడగొట్టారు. ఇక తనకు దక్కిన ఈ అరుదైన గౌరవం పట్ల ఝులన్ గోస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీటీఐతో మాట్లాడుతూ.. "ఇలాంటిది కార్యరూపం దాల్చుతుందని నేనెప్పుడూ ఊహించలేదు. అక్కడి నుంచి మ్యాచ్‌ని చూడటానికి నేను కచ్చితంగా ఇష్టపడతాను. ఏ క్రికెటర్‌కైనా ఆమె జిల్లా, రాష్ట్రం లేదా దేశానికి ప్రాతినిధ్యం వహించడం కలగా ఉంటుంది. కానీ ఇలాంటి గౌరవాన్ని అందుకోవడం నిజంగా గొప్ప అనుభూతి. జీవితాంతం గుర్తుండిపోతుంది. ఇది మహిళల క్రికెట్‌ను ప్రోత్సహించాలనే సీఏబీ దృష్టి కారణంగా మాత్రమే సాధ్యమైంది. గడిచిన 8-10 ఏళ్లలో సీఏబీ మహిళల క్రికెట్‌ను ప్రోత్సహించడంలో అద్భుతంగా చేసింది" అని అన్నారు.ప్రస్తుతం 41 ఏళ్ల ఝులన్ గోస్వామి మహిళల ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్ (ఎంఐ)కు బౌలింగ్ కోచ్, మెంటార్‌గా కొనసాగుతున్నారు. ఆమె మార్గదర్శకత్వంలోనే ముంబై జట్టు డబ్ల్యూపీఎల్ మొదటి సీజన్‌లో టైటిల్ కూడా గెలుచుకుంది. అలాగే ఈ ఏడాది ప్రారంభంలో ఆమె మహిళల కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్‌కు మెంటార్‌గా కూడా మారారు. దాంతో ఆ జట్టు టైటిల్‌ను గెలవలేకపోయినప్పటికీ ఫైనల్ వరకు వెళ్లడంలో ఝులన్ గోస్వామి మెంటార్‌గా కీలక పాత్ర పోషించారు.

## ఛాంపియన్స్ ట్రోఫీ ప్రతిష్టంభనకు తెరదించేందుకు రంగంలోకి జైషా!




వచ్చే ఏడాది ఫిబ్రవరి -మార్చిలో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టుని ఆతిథ్య పాకిస్థాన్‌కు వంపించబోమని బీసీసీఐ... మరోపక్క మెగా టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించే ప్రసక్తేలేదని పీసీబీ మొండిపట్టు... ఈ విధంగా కొన్ని వారాలుగా ఛాంపియన్స్ ట్రోఫీపై ఎడతెగని అనిశ్చితి కొనసాగుతోంది. అయితే ఈ ప్రతిష్టంభనకు వీలైనంత త్వరగా ముగింపు పలికి ఏదో ఒక పరిష్కారానికి రావాలని బీసీసీఐ సెక్రటరీ జై షా భావిస్తున్నారు. ఈ మేరకు ఆయన త్వరలోనే ఐసీసీ అధికారులతో సమావేశమవనున్నారని, ఆ తర్వాత పీసీబీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీతో మాట్లాడే అవకాశం ఉందని తెలుస్తోంది. జై షా దుబాయ్ వెళ్లి ఐసీసీ అధికారులతో సమావేశమవనున్నారని 'ఏఆర్‌వై' కథనం పేర్కొంది. ఇక పీసీబీ చీఫ్ నఖ్వీతో టెలిఫోన్‌లో మాట్లాడనున్నారని, ఈ సంభాషణలో సాధ్యమైన పరిష్కారాన్ని కనుగొనడానికి ప్రయత్నిస్తారని పేర్కొంది.మరోవైపు.. టోర్నీపై అనిశ్చితి కొనసాగుతుండగానే ఛాంపియన్స్ ట్రోఫీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా సుమైర్ అహ్మద్ సయ్యద్‌ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు గురువారం నియమించింది. ఛాంపియన్స్ ట్రోఫీని పూర్తిగా పాకిస్థాన్‌లోనే నిర్వహించాలని భావిస్తున్నట్లు ఒక ప్రకటనలో ఆయన స్పష్టం చేశారు.కాగా భద్రతా కారణాల రీత్యా టీమిండియాను పాకిస్థాన్ కు పంపించబోమంటూ ఐసీసీకి బీసీసీఐ అధికారికంగా తెలియజేసింది. భారత మ్యాచ్‌లను యూఏఈ వేదికగా నిర్వహించాలని, ఫైనల్ మ్యాచ్‌ను దుబాయ్ వేదికగా నిర్వహించాలని కోరింది. ఈ సమాచారాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఐసీసీ తెలియజేసింది. అయితే హైబ్రిడ్ మోడల్ విషయంలో పీసీబీ మొండి వైఖరిని కొనసాగిస్తోంది. తటస్థ వేదికల్లో మ్యాచ్‌లు నిర్వహించే ఉద్దేశం లేదని చెబుతోంది.

# మిల్కీ కాదు గోల్డెన్ బ్యూటీ



మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి సుదీర్ఘ కాలం అవుతున్నా ఇప్పటికీ వరుస సినిమాలతో, సిరీస్‌లతో బిజీ బిజీగానే ఉంటుంది. తాజాగా ఈమె బాలీవుడ్‌లో చేసిన సినిమా ప్రమోషన్‌లో భాగంగా పలు ఆసక్తికర పోస్ట్‌లను, ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. ఈ మధ్య కాలంలో టాలీవుడ్‌లో ఈ అమ్మడు సినిమాలు చేయక పోయినా అభిమానులు సోషల్ మీడియా ద్వారా ఆమె షేర్ చేస్తున్న ఫోటోలు, వీడియోలతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట తమన్నాను ఎప్పుడూ అభిమానిస్తూ, ఫాలో అవుతున్న వారు చాలా మంది ఉన్నారు. తాజాగా వారి కోసం మరో అందాల ఆరబోత ఫోటో షూట్‌ను ముద్దుగుమ్మ తమన్నా షేర్ చేసింది.ఈసారి మిల్కీ బ్యూటీ తమన్నా క్లీ వేజ్ షో చేస్తూ బంగారు వర్ణపు డ్రెస్‌లో మెరిసింది. నేను గోల్డెన్ గర్ల్ అంటూ తనకు తాను ట్యాగ్ ఇచ్చుకుని అందమైన ఫోటోలను షేర్ చేసిన ముద్దుగుమ్మ తమన్నా పోటోలు ఎప్పటిలాగే వైరల్ అవుతున్నాయి. ఇండస్ట్రీలో వచ్చి ఇన్నాళ్లు అయినా, మూడు పదుల వయసులోనూ మిల్కీ బ్యూటీ ఈ స్థాయి అందం ఎలా సాధ్యం అర్థం కాదు అంటూ నెట్టింట కొందరు కామెంట్ చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్న నేపథ్యంలో పాపం టాలీవుడ్ లో ఆఫర్లు దక్కక పోవడం విచారకరం అంటూ ఆవేదన చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు.మిల్కీ బ్యూటీ తమన్నా సీనియర్ హీరోలకు జోడీగా అయినా వరుసగా సినిమాలు చేస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. వెబ్ సిరీస్‌లతో పాటు ప్రత్యేక పాటల్లోనూ కనిపించేందుకు ఎలాంటి మొహమాటం లేదని చెబుతూ ఉన్న ఈ అమ్మడు మరోసారి ఒక స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్ ను చేసేందుకు రెడీ అయ్యిందని తెలుస్తోంది. హిందీలో ఈమె వరుసగా సినిమాలు చేస్తోంది. కానీ ఇప్పటి వరకు ఈమెకు సాలిడ్ సక్సెస్, మంచి గుర్తింపు దక్కించుకోలేక పోయింది.హిందీతో పాటు ఇతర భాషల్లో ఆఫర్లు సొంతం చేసుకుంటూనే మరో వైపు సోషల్ మీడియాలో ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా తమన్నా తన ఉనికిని కాపాడుకుంటూ వస్తుంది. మరో అయిదు పదేళ్ల పాటు తమన్నా ఇదే అందంతో, ఇంతే బిజీగా ఉండాలని, మరిన్ని సినిమా ఆఫర్లు తమన్నాకు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం మిస్ అయిన స్టార్ హీరోల సినిమాలు ఈమెకు మళ్లీ దక్కాలని కొందరు కోరుకుంటున్నారు. టాలీవుడ్‌లో మిల్కీ బ్యూటీ ఇదే అందంను కంటిన్యూ చేస్తే బిజీ అయ్యేనా చూడాలి.

# బుచ్చిబాబు ఎదురు చూస్తోన్న రోజు వచ్చేసిందిలా!



ఆర్సీ 16 షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా? అని మెగా అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమా ప్రారంభోత్సవం జరుపుకుని నెలలు గడుస్తున్నా? ఇంత వరకూ రెగ్యులర్ షూటింగ్ మొదలవ్వలేదు. దీంతో ఏడాది కూడా ముగుస్తుండటంతో ఇక వచ్చే ఏడాదే షూటింగ్ మొదలువుతందని అంతా భావిస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో మైసూర్ లో మొదలవుతుందని ప్రచారం జరిగింది.తాజాగా దాన్ని నిజం చేస్తూ దర్శకుడు బుచ్చిబాబు అభిమానులందర్నీ సర్ ప్రైజ్ చేసాడు. నేటి నుంచే ఈ సినిమా షూటింగ్ మైసూర్ లో మొదలవుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా మైసూరులోని చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇది ఎంతో ముఖ్యమైన రోజు. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తోన్న రోజు వచ్చేసింది. మీ అందరి అశీర్వాదం ఉండాలి అని ఆయన ట్వీట్ చేసారు. అలాగే ఆయన ఆలయం ఎదుట దిగిన ఓ ఫోటోని కూడా షేర్ చేసారు.ఇప్పుడీ వార్త...ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టడానికి ఇంకా 40 రోజులు సమయం ఉండగానే ఆర్సీ 16 షూటింగ్ షురూ చేసారు. ఇప్పటికే రామ్ చరణ్ కూడా మైసూరు కు చేరుకున్నారు. తొలి షెడ్యూల్ ఆయనతోనే మొదలవుతుంది. ఇతర కీలక పాత్రధారులంతా ఈ షూట్ లో పాల్గొంటారు. అలాగే సినిమా జగపతి బాబు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన కూడా ఎంట్రీ ఇస్తున్నట్లు చిత్ర యూనిట్ రివీల్ చేసింది.ఇందులో చరణ్కి జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోంది. అయితే అమ్మడు ఈ షెడ్యూల్ పాల్గొన్నట్లు లేదు. హీరోయిన్ లేకుండానే ఈ షెడ్యూల్ ముగించేలా కనిపిస్తున్నారు. ప్రస్తుతం జాన్వీ కపూర్ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉంది. ఇటీవలే ఆమె నటించిన దేవర ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ సినిమా రిలీజ్ అనంతరం ముంబైకి వెళ్లిపోయింది. అక్కడ నుంచే తన యాక్టివిటీస్ అన్నింటిని కొనసాగిస్తుంది.

# తంగం చూపుల్లో తడిసి ముద్దయ్యేలా..!



శ్రీదేవి తనయురాలు తెరంగేట్రం అనగానే అటు బాలీవుడ్ లోనే కాదు సౌత్ లో కూడా ఆమె గురించి డిస్కషన్స్ పెట్టారు. 2018 లో దడక్ తో ఎంట్రీ ఇచ్చిన జాన్వి కపూర్ ఒక్కో సినిమా చేస్తూ ప్రేక్షకులకు దగ్గరవుతూ వచ్చింది. ఇక సౌత్ లో ఆమెకు ఉన్న క్రేజ్ చూసి ఎన్టీఆర్ దేవర సినిమాకు ఓకే చెప్పింది. తెలుగు తెర మీద జాన్వి అందాల ప్రదర్శన దేవర్ 1కు కలిసి వచ్చిందని చెప్పొచ్చు. ఇక దేవర 1 తర్వాత వెంటనే చరణ్ తో కూడా లక్కీ ఛాన్స్ పట్టేసింది.చరణ్ బుచ్చి బాబు కాంబో సినిమాలో జాన్వి కథానాయికగా నటిస్తుంది. వీటితో పాటు బాలీవుడ్ సినిమాలు కూడా చేస్తుంది. ఐతే దేవర తో సౌత్ ఆడియన్స్ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల ప్రేమను రుచి చూసిన జాన్వి కపూర్ ఇక్కడే వరుస సినిమాలు చేయాలని చూస్తుంది. ఐతే సినిమాలతోనే కాదు తన ఫోటో షూట్స్ తో కూడా జాన్వి కపూర్ ఆడియన్స్ ని మెప్పిస్తుంది.చూపు తిప్పుకోలేని విధంగా జాన్వి అందాల జాతర తన ఫాలోవర్స్ కు స్పెషల్ ట్రీట్ అందిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు మరో క్రేజీ ఫోటో షూట్ తో జాన్వి అదరగొట్టేస్తుంది. లైట్ కలర్ డ్రస్ తో లూజ్ హెయిర్ వేసుకుని అలా తన ఓర చూపులతో మత్తుజల్లేస్తుంది అమ్మడు. అలా తనను చూస్తూ ఉండిపోవాల్సిందే అనేంతగా అమ్మడి లుక్స్ ఉన్నాయి.దేవరలో తంగం గా తన అందచందాలతో అదరగొట్టిన జాన్వి కపూర్ ఓ పక్క నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూనే మరోపక్క గ్లామర్ పరంగా తన స్ట్రెంగ్త్ చూపిస్తుంది. జాన్వి చేసే ఫోటో షూట్స్ కి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. ఆమె గ్లామర్ షోకి పిచ్చెక్కిపోతున్న ఫాలోవర్స్ చాలామంది ఉన్నారు. తెలుగులో తంగం అదే మన జాన్వి ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ కాగా కచ్చితంగా రాబోతున్న సినిమాలతో అమ్మడు మరింత క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు. ఈమధ్య తెలుగు సినిమాలు పాన్ ఇండియా వైడ్ గా సత్తా చాటుతున్న ఈ టైం లో జాన్వి కపూర్ కూడా ఇక్కడే ఎక్కువ ఫోకస్ చేయాలని చూస్తుంది. అటు సినిమాలు ఇటు ఫోటో షూట్స్ రెండు బ్యాలెన్స్ చేస్తూ జాన్వి దుమ్ముదులిపేస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM